

మెదక్ నుంచి బ్యాలెట్ బాక్సులు, ఈవీఎంలతో తరలివెళ్తున్న ఎన్నికల సిబ్బంది



మెదక్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో పేర్లు నమోదుచేసుకుంటున్న ఎన్నికల అధికారులు

# పోలింగ్‌కు వేళాయె..

- మెదక్ జిల్లాలో 579 పోలింగ్ కేంద్రాలు 4,40,341 మంది ఓటర్లు
- 428 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్
- డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుంచి సామగ్రితో పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సిబ్బంది
- ఇప్పటికే ఇంటింటికీ పోల్ చీటీలు అందజేత
- ఉదయం 7నుంచి సాయంత్రం 5వరకు ఓటింగ్
- అసెంబ్లీ ఎన్నికల బరిలో 24 మంది అభ్యర్థులు
- పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు
- డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు

మెదక్, నవంబర్ 29 (నమస్తే తెలంగాణ) : రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాటు చేసింది. గురువారం (నేడు) పోలింగ్ జరగనున్న నేపథ్యంలో పటిష్ట బందోబస్తు కల్పించారు. బుధవారం జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలోని డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో పోలింగ్ సిబ్బందికి వీవీ ప్యాట్లు, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, ఈవీఎంలు, ఎన్నికల మెటీరియల్ పంపిణీ చేశారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మినీ బస్సుల్లో సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్లారు. పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

### మెదక్ జిల్లాలో 579 పోలింగ్ కేంద్రాలు

మెదక్ జిల్లాలో మెదక్, నర్సాపూర్ అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. మొత్తం 579 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇందులో 4,40,341 మంది ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. మెదక్ నియోజకవర్గంలో 2,16,748 మంది ఓటర్లు ఉన్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలో 2,23,593 మంది ఓటర్లు ఉన్నారు.

### మెదక్ నియోజకవర్గంలో..

మెదక్ నియోజకవర్గంలో 2,16,748 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుషులు 1,03, 654 మంది, మహిళలు 1,13, 089 మంది, ఇతరులు 5 మంది ఉన్నారు. మెదక్ నియోజకవర్గంలో 274 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇందుకోసం 274 మంది పోలింగ్ అధికారులు, 274 మంది ఏపీవోలు, 548 మంది ఓపీవోలు, 28 మంది సెక్టోరియల్ అధికారులు, 28 మంది రూట్ అధికారులను నియమించారు. మహిళా దివ్యాంగుల కోసం 1, మహిళలకు 5, మోడల్ పోలింగ్ 5 కేంద్రాలు ఏర్పాటు చేశారు.

### నర్సాపూర్ నియోజకవర్గంలో..

నర్సాపూర్ నియోజకవర్గంలో 2,23,593 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుషులు 1,09,240 మంది, మహిళలు 1,14,346 మంది, ఇతరులు 7 మంది ఉన్నారు. ఈ నియోజకవర్గంలో 305 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇందుకోసం 305 మంది పోలింగ్ అధికారులు, 305 మంది ఏపీవోలు, 610 మంది ఓపీవోలు, 30 మంది సెక్టోరియల్ అధికారులు, 30 మంది రూట్‌టు అధికారులను నియమించారు. మహిళా దివ్యాంగుల కోసం 1, మహిళలకు 5, మోడల్ పోలింగ్ కేంద్రాలు 5 ఏర్పాటు చేశారు.



బ్యాలెట్ బాక్సులు, ఈవీఎంలతో ఎన్నికల సిబ్బంది

### బరిలో 24 మంది అభ్యర్థులు..

మెదక్ నియోజకవర్గంలో 13 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలో 11 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. ఇప్పటికే అభ్యర్థులంతా ప్రచారాన్ని హోరెత్తించారు.మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థిగా పద్మాదేవేందర్‌రెడ్డి, నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి పోటీచేస్తున్నారు.

### 579 కేంద్రాల్లో వసతులు..

మెదక్ జిల్లాలోని రెండు నియోజవకర్గాల్లో మొత్తం 579 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా, అర్బన్‌లో 65 పోలింగ్ కేంద్రాలు, రూరల్‌లో 514 కేంద్రాలు ఉన్నాయి. వీటిల్లో అన్ని మౌలిక వసతులు కల్పించారు. వృద్ధులు, దివ్యాంగుల కోసం ర్యాంపులు నిర్మించారు. పోలింగ్ కేంద్రాలను ఓటర్లు గుర్తించేలా ఏర్పాట్లు చేశారు. దూర ప్రాంతాల్లోని వృద్ధులు, దివ్యాంగులను కేంద్రాలకు తీసుకువచ్చేలా వాహనాలను అందుబాటులో ఉంచారు.



ఎన్నికలకు పోలీసులు భారీ బందోబస్తు

### 428 కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్..

మెదక్ జిల్లాలో 579 పోలింగ్ కేంద్రాలు ఉండగా.. ఇందులో 428 కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ చేయనున్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంలు పనిచేయకపోయినా, ఇతర సమస్యలు ఉన్నా సెక్టార్ అధికారులు పరిష్కరిస్తారని ఎన్నికల కమిషన్ పేర్కొంది.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

# పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించాలి

**ఎస్పీ రోహిణి ప్రియదర్శిని**



పోలీసులకు సూచనలిస్తున్న ఎస్పీ రోహిణిప్రియదర్శిని

మెదక్ అర్బన్, నవంబర్ 29 : ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందితో పోలీసు సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని బుధవారం సూచించారు. నేడు అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మెదక్ జిల్లా కేంద్రంలోని బాయ్స్ జూనియర్ కళాశాల, నర్సాపూర్ బీవీఆర్ఐటీ కళాశాలలో ఎన్నికల విధులకు వెళ్తున్న పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా శాంతియుతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్క పోలీస్ అధికారి, సిబ్బంది కృషి చేయాలన్నారు. ఓటర్లు క్యూలైన్లు పాటించే విధంగా, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. చెక్ పోస్టుల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది ఓటర్లను ప్రలోభపెట్టే వారిపై నిఘా పెట్టాలని, ఎవరైనా ఎన్నికల ఉల్లంఘనకు పాల్పడితే తక్షణమే సంబంధితపై అధికారులకు తెలుపాలన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు,
వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు
మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
సిద్దిపేట/గజ్వేల్/తూప్రాన్/మెదక్ : 80966 77663
సంగారెడ్డి/జహీరాబాద్/నారాయణఖేడ్ : 9182777658
పటాన్‌చెరు : 80966 77657